MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 25 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# దేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించిన వ్యక్తి కామ్రేడ్ సురవరం

**పార్టీలకతీతంగా కామ్రేడ్ కు ఘన నివాళులు**

**భారీగా తరలిన మునుగోడు నేతలు కన్నీటి వీడ్కోలు పలికిన నేతలు**



2లో



# మంచంపట్టిన పల్లెలు!

విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

జిల్లాలో పంజా విసురుతున్న సీజనల్ వ్యాధులు

భారీ సంఖ్యలో దవాఖానలకు క్యూ కడుతున్న రోగులు

యాదాద్రిలో నిత్యం 300 పైగా జ్వరం కేసులు

'సర్కారు'లో సదుపాయాలు అంతంతే..

టెస్టుల పేరుతో 'ప్రైవేట్'లో అడ్డగోలు దోపిడీ

2లో



2లో

## నగరంలో వేర్వేరు చోట్ల డ్రగ్స్ పట్టివేత..8మంది అరెస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున వేర్వేరు చోట్ల దాడులు జరిపారు. ఈ దాడుల్లో 8మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 33.3గ్రాముల కొకైన్,7.97 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెలితే..నగరానికి చెందిన మిస్బహుద్దీన్ ఖాన్, అలీఅస్గర్‌లు డ్రగ్స్‌కు బానిసలుగా మారారు.



7లో

## పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

# రోడ్డుపైన పేరుకుపోయిన మట్టిని తొలగించి శుభ్రం చేయాలి: దొడ్ల వెంకటేష్ గౌడ్



ఇటీవల కురుస్తున్న వర్షాలతో 124ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరద నీటి సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. వర్షపు నీటితో పాటు మట్టి కూడా రోడ్డు మీద రావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి రోడ్డుపైన పేరుకుపోయిన మట్టిని తొలగించి శుభ్రం చేయాలని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, %+నవీజ% అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మంచంపట్టిన పల్లెలు!

భువనగిరి జిల్లాలో విష జ్వరాలు విజృభిస్తున్నాయి. వైరల్ ఫీవర్లు జోరందుకున్నాయి. ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం, ప్రభుత్వం పట్టించుకోపోవడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వైరల్ జ్వరాలతో జనం దవాఖానల ఎదుట బారులుదీరుతున్నారు. జిల్లా కేంద్ర దవాఖానలోనే సౌకర్యాలు కరువయ్యాయి. మండలాలు, గ్రామాల్లో సరైన వైద్య సదుపాయం లేక జనం ప్రైవేట్ దవాఖానలకు పరుగులుదీస్తున్నారు.

**ఆస్పత్రులకు రోగుల క్యూ..**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా వైరల్ ఫీవర్లు పెరిగిపోతున్నాయి. మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి వ్యాధులు వ్యాప్తిస్తున్నాయి. జిల్లా కేంద్ర దవాఖానతోపా టు రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ ఏరియా ఆస్పత్రులు, 21 పీహెచ్‌సీలతోపాటు సబ్ సెంటర్లు జిల్లాలో ఉన్నాయి. అన్ని చోట్ల రోగులు క్యూ కడుతున్నారు. ఉదయం నుంచే దవాఖానలకు భారీగా తరలివస్తున్నారు. జ్వరం, దగ్గు, వాంతులు, విరేచనాలతో తరలివస్తున్నారు. జిల్లాలో సాధారణంగా ప్రతి రోజూ ప్రభుత్వ దవాఖానలకు 2వేల వరకు ఓపీ నమోదయ్యేవి. ప్రస్తుతం నిత్యం 3వేల పైనే ఔట్ పేషెంట్లు వస్తున్నారు.

**ప్రత్యేక పాలన.. పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..**

కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుతం ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. వీరంతా ఇప్పటికే తమ విధులు నిర్వహిస్తూనే.. ఆయా మండలాలు, గ్రామాల బాధ్యతలు చూస్తున్నారు. రెండు పనులు కావడంతో పారిశుద్ధ్యంపై సరిగా ఫోకస్ పెట్టడంలేదని తెలుస్తున్నది. వరుస వర్షాలతో ఊర్లన్నీ చిత్తడిగా మారిపోయాయి. దీంతో గ్రామాలు, పట్టణాల్లో చెత్తచెదారం పేరుకుపోతున్నది. డ్రైనేజీలు క్లీన్ చేయడంలేదు. మురుగు నీరు వచ్చి చేరుతున్నది. దోమలు, ఈగలు రోగాల వ్యాప్తికి కారణమవుతున్నాయి. పందులు, కుక్కలు పెద్ద సంఖ్యలో సంచరిస్తున్నాయి. అంతే కాకుండా దోమల నివారణకు చర్యలు తీసుకోవడంలేదు.

**నిత్యం 300 ఫీవర్ కేసులు..**

సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేశారు. ఇవి ఎప్పటికప్పుడు అలెర్ట్‌గా ఉంటూ చర్యలు తీసుకుంటాయి. ఈ బృందంలో జిల్లా మలేరియా అధికారి, జిల్లా సహాయ మలేరియా అధికారి, ముగ్గురు సబ్ యూనిట్ ఆఫీసర్లు ఉంటారు. వీరు ఎప్పటికప్పుడు జిల్లాలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేస్తుంటారు. ప్రస్తుతం కేసులు నమోదైన చోట జ్వర సర్వేలు నిర్వహిస్తున్నారు. కేసుల సంఖ్య ఉన్న చోట చుట్టు పక్కల ఇండ్లను పూర్తిగా పరీక్షిస్తున్నారు. ఫీవర్ సర్వే ప్రకారం జిల్లాలో ప్రతి రోజు 300 కేసులు నమోదవుతున్నాయి. ర్యాపిడ్ టెస్టులు చేయడంతోపాటు మందులు అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు చెబుతున్నారు.

జిల్లా కేంద్రంలోని దవాఖానలో సదుపాయాల్లేవు..

భువనగిరి పట్టణంలో ఉన్న జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కనీస సదుపాయాలు కరువయ్యాయి. ఆస్పత్రిలో పేషెంట్ల తాకిడి పెరిగింది. రోగ నిర్ధారణ పరీక్షలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఆస్పత్రిలోని ల్యాబ్ వద్ద నమూనాలు తీసుకోవడానికే గంటల సమయం పడుతున్నది. పదుల సంఖ్యలో రోగులు క్యూ కట్టాల్సిన పరిస్థితి. ఇప్పటికే రోగాలతో బాధపడుతున్న వారు రెండు, నుంచి మూడు గంటల లైన్‌లో నిల్చోవాల్సి వస్తున్నది. డాక్టర్లు కూడా ఎక్కువ సమయం కేటాయించడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రకాల మందులు మాత్రమే అందిస్తున్నారు. వైద్యులు రాసిన చీటీల్లో సగం మాత్రమే ఇస్తున్నారు. మిగతావి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారు. దాదాపు అన్ని పీహెచ్‌సీల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

**ప్రైవేట్‌లో అడ్డగోలు దోపిడీ..**

సీజనల్ వ్యాధుల కాలం వచ్చిందంటే ప్రైవేట్ హాస్పిటళ్లు, ల్యాబ్‌లకు పంట పండినట్లే. రోగుల ఇబ్బందులను ఆసరా చేసుకుని అందిన కాడికి దోచుకుంటున్నారు. అవసరం లేకున్నా అడ్డగోలుగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ల్యాబ్‌ల్లో నాణ్యమైన పరీక్షలు నిర్వహించడంలేదు.



# నగరంలో వేర్వేరు చోట్ల డ్రగ్స్ పట్టివేత..8మంది అరెస్ట్

డ్రగ్స్ తీసుకోవడానికి తరచూ బెంగుళూరు వెళ్లి గ్రాము కొకైన్ రూ.9వేలచొప్పున కొనుగోలు చేసి నగరానికి తీసుకొచ్చేవారు. అమెరికా నుంచి నగరానికి వచ్చిన యూఎస్ఏ పౌరుడు జుబేర్ అలీ కారును వీరు రాకపోకలు సాగించేందుకు ఉపయోగించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు డ్రగ్స్ రవాణా చేస్తున్న మిస్బహుద్దీన్‌ఖాన్, అలీ అస్గర్‌లను రామ్‌కోఠిలోని వర్ధమాన్ బ్యాంక్ వద్ద రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 33.3గ్రాముల కొకైన్‌తో పాటు ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ప్రాంతంలో సూటీపై అక్రమంగా ఎండీఎంఏ డ్రగ్స్ తరలిస్తున్న మీర్జా సాఫీ అలీ, అబ్దుల్ ఉబ వైట్ సయ్యద్, అబ్దుల్ హుస్సేన్‌లను అరెస్ట్ చేసి, 5.88 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో నాగుల సాయి ప్రవీణ్, మనోచందర్, శ్రీవర్ధన్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి 2.07 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.

# ఘనంగా శేరిలింగంపల్లి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.

మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి ఇంచార్జ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆధ్వర్యంలో జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మరియు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,బీ ఆర్ ఎస్ వీ ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస యాదవ్, మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్ల కార్పొరేటర్ లు రోజా దేవి, జూపల్లి సత్యనారాయణ రావు, సింధు రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, రంగారావు, సాయి బాబా పలు డివిజన్ల ఇన్చార్జ్ లు తదితర ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ మారబోయిన రవి యాదవ్.



# హన్మాపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- వడపర్తి నుండి చీకటి మామిడి వరకు రెండు వరుసల(డబుల్) రోడ్డును వెంటనే పూర్తి చేయాలి
- సిపిఎం డిమాండ్

**భువనగిరి, ఆగష్టు 24(క్రైమ్ మిర్రర్):** హన్మాపురం గ్రామంలో 2023లో శంకుస్థాపన చేసి 70 శాతం నిర్మాణం పూర్తి చేసిన గ్రామపంచాయతీ భవనానికి మరిన్ని నిధులు కేటాయించి పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. వడపర్తి మెయిన్ రోడ్డు నుండి చీకటిమామిడి గ్రామం వరకు రెండు వరుసల రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఆదివారం సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం, వడపర్తి గ్రామాలలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలకు కలిసి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హన్మాపురం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని " నిరసన " కార్యక్రమం, వడపర్తి మెయిన్ రోడ్డు నుండి నుండి చీకటిమామిడి వరకు రెండు వరుసల (డబల్ రోడ్డు) రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని " రాస్తారోకో " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎస్.డి.ఎఫ్ నిధుల కింద 20 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిర్మాణానికి మంజూరు చేయగా 70 శాతం భవనం పూర్తయిందని మిగతా పనులు కావాలంటే ఇంకా ఐదు నుండి పది లక్షల రూపాయలు అవసరం ఉన్నాయని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్డింగ్ నిర్మాణ విషయంలో ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్ ప్రదేశములో పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో భవనము కూడా శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఉందని అన్నారు. కనీసం గ్రామ పంచాయతీ కార్యదర్శి నూతన గ్రామపంచాయతీ నిర్మాణ ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తను, కంప చెట్లను తొలగించే పరిస్థితుల్లో లేరని అన్నారు. స్థానిక శాసనసభ్యులకు గ్రామ ప్రజలు అనేకమార్లు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తిచేసి




ప్రజలకు అందుబాటులోకి తేవాలని నర్సింహ సూచించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రం నుంచి బొమ్మలరామారం వరకు ప్రధాన రోడ్డుగా ఉన్న వడపర్తి మెయిన్ రోడ్డు నుండి చీకటిమామిడి వరకు రెండు వరుసల (డబల్ రోడ్డు) కోసం ఉన్న రోడ్డును తోవ్వి నాలుగు నెలలు గడుస్తున్న పనులు మాత్రమే జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. మట్టి, కంకర పోయడం వల్ల ప్రయాణికులు ఆ రోడ్డు వెంబడి ప్రయాణించడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, వడపర్తి గ్రామంలో దుమ్ము, దూళితో, కంకర తేలి ప్రజలకు దెబ్బలు తాకి గాయపడుతున్నారని అన్నారు. నెల రోజులలో రోడ్డును పూర్తి చేస్తామన్న కాంట్రాక్టర్, అధికారులు నాలుగు నెలలైనా పనులు పూర్తి చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రయాణికుల, ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య , హన్మాపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య , వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల అంజయ్య తోపాటు రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం పార్టీ సభ్యులు, ప్రజలు బండి శ్రీను, దయ్యాల మల్లేష్ , రాగాల రాజేశ్వర్, తోటకూరి నాగరాజు, కుసుమ మధు, పాండాల బాలరాజు, ముదుగుల రాజు, గంగనబోయిన రాజు, ఎర్రబోయిన మల్లేష్ రాపాక రమేష్ , గోరంతల ఉమేష్ , కొండ మనోజ్, తాటికొండ పోషమల్లు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి: సినీ నటుడు అల్లు శిరీష్

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్ :** భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్లే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ తెలిపారు శంషాబాద్ లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుసన్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐబీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్ట్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐబీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగిందన్నారు. నా ట్రైనర్ తరుణ్.. ఆయన ఒక ఐబీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని చెప్పారు. నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐబీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని




ఆకాంక్షించారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే.. బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలన్నారు. క్రీడాకారులకు స్పాన్సర్షిప్లు అందించాలన్నారు. ఎందుకంటే, బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు. ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కి మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు. భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు.



# కేజీబీవీల్లో నాణ్యమైన విద్యనందించాలి

**- డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వెల్దండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని డిఇఓ పరిశీలించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి డిఇఓ ఆదేశించారు. కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి డిఇఓ రమేష్ కుమార్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వెల్దండ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థులతో డిఇఓ మాట్లాడి విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డిఇఓ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. డిఇఓ వెంట టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి -గోపి రజక

**ప్రభుత్వ కార్యాలయాలలో ధోబీ పోస్టులు భర్తీ చేయాలి ? చిన్నోల్ల భాస్కర్**

**కామారెడ్డి, ఆగష్టు 24(క్రైమ్ మిర్రర్):** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజక వృత్తిదారుల దోభీ ఘాట్లను ఆధునికీకరణ చేసి యంత్ర పరికరాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నోల్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ 50 సం.లు నిండిన కులవృత్తిదారులకు ఆసరా పెన్షన్లు ఇస్తామని, ప్రభుత్వ కార్యాలయాలలో ధోబీ పోస్టులు భర్తీ చేస్తామని, కులవృత్తిదారులకు డ్రై క్లీనింగ్ ఇస్త్రీ షాపులు పెట్టుకునేందుకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని, కులవృత్తి చేసుకుంటున్న కులాలకు జిల్లా కేంద్రాలలో 50 దుకాణ సముదాయ షాపులు నిర్మించి తక్కువ కిరాయికి ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడిన మాటలను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ద్వారా చేయించాలని కోరారు.దకామారెడ్డి జిల్లాలో బతుకుదెరువు లేక రోజురోజుకూ వలసదారుల సంఖ్య పెరుగుతుందని కాబట్టి జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంపొందించి వలసలను ఆపాలని జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సున్నంగారి బాస్కర్, చాకలి సాయిలు తదితరులు పాల్గొన్నారు





# యువత స్వయంకృషితో ఎదగాలి: దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** యువత జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం కృషితో ఎదగడం అభినందనీయమని మాజీ జడ్పీటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరత్ నాయక్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో ఆక్వారి శివ నూతనంగా ప్రారంభించిన తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంటర్ప్రైజెస్ లో పేపర్ ప్లేట్ మేకింగ్ మిషన్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన షాప్ ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ను తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ శివ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఉపసర్పంచ్ గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మహేందర్, జలీల్, నాయకులు జంగయ్య, ప్రభాకర్, నరసింహ, సత్యనారాయణ, జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, బిక్షపతి, నరేందర్, జంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు. 2025- 26 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 2026-27 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలతోపాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.



# సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం సిపిఐ. పార్టీ కి తీరని లోటు..

## సిపిఐ. జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్..



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ.. సుధాకర్ రెడ్డి గారు 1942 మార్చి 25న మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రవుపల్లి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో పట్టభద్రులయ్యారు. విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ %ు% ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో పనిచేశారు. 1998, 2004 ఎన్నికలలో నల్గొండ నియోజకవర్గం నుండి రెండుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. 2012 నుండి 2019 వరకు సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మీరు లేని లోటు సిపిఐ పార్టీకి తీరని లోటు. కార్మికులు, రైతులు, వెనుకబడిన వర్గాల సమస్యలపై తనదైన శైలిలో గళం విప్పారు. ప్రముఖ మార్క్సిస్ట్ %ు% లెనినిస్ట్ మేధావిగా దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. కార్మిక కర్షక పీడిత జనావళి కోసం ఆయన త్యాగాలు వెలకట్టలేనివి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్. సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాచర్ల సురేష్. జుట్టు శేఖర్, మ్యాక చంద్రయ్య, మల్లారపు అంజయ్య, కొత్తూరి చంద్రశేఖర్, గుడివందుల అరుణ్ కుమార్, మల్లారపు సురేష్, దుమాల రమేష్, మల్యాల అంజయ్య, దీకొండ రవి, ఈరెల్లి రాయమల్లు, ఆవుల కనకయ్య, గుడివందుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# పాడేది బి. సి. ల పాట... పదవులేమో ఓ. సిల కా....?



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** భారత దేశ ఉపరాష్ట్రపతిగా ధన్కడ్ రాజీనామా చేసిన నేపథ్యంలో భారతదేశం వ్యాప్తంగా బీసీ వాణి విస్తృతముగా నడుస్తున్న సందర్భముగా జాతీయ పార్టీలు ఒక ఆలోచన క్రమంలో నిర్ణయం తీసుకోవలసిన అవసరము ఉన్నది జాతీయ కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేసే పార్టీగా అధిక ప్రచారం చేసుకుంటుంది మరియు ఇండియా కూటమికి బీసీలు కనిపించలేదా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ని భారత దేశ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రేవంత్ రెడ్డి ప్రకటించవచ్చు కదా జాజుల శ్రీనివాస్ గౌడ్ విద్యావేత్త మరియు సామాజిక అవగాహన కలిగిన నాయకుడు మరియు భారతదేశ వ్యాప్తంగా బీసీలను సమాయత్తం చేస్తున్న నాయకుడు దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో సభలు సమావేశాలు పెడుతూ బీసీ సమాజాన్ని మేల్కొల్పుతూ ముందుకు పోతున్న మహా నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ముఖ్యమంత్రి బీసీ కులగరణ చేసినామని బీసీలకే మా పార్టీ పెద్దపీట వేస్తుందని తన వానిని ఢిల్లీ వీధులలో వినిపిస్తూ జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తూ బీసీల పక్షపాతిగా పేరుగాంచాలని ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి కి ఈరోజు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ప్రకటించడంలో మీకు బీసీలపై ఎంత ప్రేమ ఉందో మీ అంతర్యము ఏమిటో బీసీ సమాజానికి అంతు పట్టడం లేదు . ఈ ద్వందనీతి ఏమిటో ముఖ్యమంత్రి తేట తెల్లం చేయవలసిన అవసరము ఉంది తెలంగాణ నుండి అభ్యర్థిని నిలిపినారు చాలా సంతోషం కానీ ఈ దేశవ్యాప్తంగా 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలలో మీకు ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు కనిపించలేదా బీసీలను నమ్మించి ద్రోహం చేయాలనే ఆలోచనలో ఈ నాయకులు ఉన్నారన్నది బీసీ సమాజం గుర్తించాలి అందరికీ అందుకే బీసీలు , తమ ఓటు ను మన సామాజిక వర్గాలకు వేసుకుంటే మన సమాజం బాగుపడుతుందని సూచిస్తున్నాం బిసి విద్యావంతులు మేధావులు ప్రొఫెసర్ అడ్వకేట్ డాక్టర్స్ వివిధ ఉద్యోగ సంఘం నాయకులు ఈ ప్రభుత్వాల ద్వంద వైఖరిని బీసీ ప్రజలలోకి తీసుకపోయి ఎండగట్టాలి బీసీలకు మేమే కులగల చేశాము మేమే రిజర్వేషన్లు కల్పిస్తాము అని నమ్మబలికి ఈరోజు అత్యున్నతమైన పదవి భారతదేశ ఉపరాష్ట్రపతి బీసీ సమాజానికి ఎందుకు ఇవ్వలేదు దీని గురించి మెజార్టీ ప్రజలు ఈ రాజకీయ పార్టీల గురించి ఆలోచించవలసిన అవసరము ఎంతైనా ఉన్నది మనమేంతో మాకంతా అనే నిదా నినాదంతో మనము ఉద్యమాలు పోరాటాలు సోషల్ మీడియా ను ఉపయోగించుకొని 60 శాతానికి పైగా ఉన్న బీసీలను చైతన్య పరిసవలసిన అవసరము ఎంతైనా ఉంది బీసీలు తమ హక్కులను కోల్పోతున్నారు వాటిని మనము దక్కించుకోవాలంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు బీసీ ఇజం ముందుకు పోవలసిన అవసరము ఉంది మేమే బీసీలకు పేటెంట్ అనే జాతీయ పార్టీల నాయకులు బీసీలను ఎన్నికల వరకు ఉపయోగించుకొని ఆ తర్వాత అత్యున్నత పదవులలో వచ్చేవరకు వారి వారి అగ్రవర్ణ సామాజిక వర్గాలను నిలబెడుతూ 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలను అణిచివేస్తున్నారు ఈ పద్ధతి మార్చుకొని మెజార్టీ ప్రజలను ప్రోత్సహించాలి అత్యున్నత పదవిలలో నిలబెట్టాలి గౌరవించాలి బీసీ జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సేవలను ఏదో రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వారిని గుర్తించి ఉపయోగించుకోవాలి కేవలం ఓట్ల కోసం మా బీసీ నాయకులను మచ్చిక చేసుకుని వారి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు తప్ప మాకు మా బీసీ సమాజానికి ఎలాంటి పదవులు దక్కకుండా అడ్డుకుంటున్నారు మెజార్టీ ప్రజలలో భారీగా మార్పులు రావాలి మన హక్కులను కాపాడుకోవడానికి గ్రామీణ ప్రాంతాల నుండి చైతన్యం కావాలి గ్రామీణ ప్రాంతాలలో మెజార్టీ ప్రజలు బీసీలు రాజకీయ పార్టీలకు తొత్తులుగా ఉండకుండా ఆ పార్టీలకు ఒత్తిడికి లొంగకుండా స్వతంత్రముగా ఉండి బీసీ సమాజాన్ని ఎవరైతే మేల్కొల్పుతారో అలాంటి నాయకున్ని ప్రజాప్రతినిధిగా ఎన్నుకొని గ్రామము నుండి దేశ అత్యున్నత పదవిని సాధించేవరకు బీసీలు అలుపు ఎరుగని పోరాటాలు చేయవలసిన అవసరం ఉంది మొగల్ సామ్రాజ్యం బ్రిటిష్ సామ్రాజ్యం డచ్చువారు ఫ్రెంచ్ వారు ఎలా అయితే మన భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చినారో వారిని తరిమికొట్టడానికి వందల సంవత్సరాలు నరకం అనుభవించినాము ఆఖరికి న్యాయం మన పక్షాన ఉంది కాబట్టి వారు మన దేశాన్ని వదిలి పోవడానికి ఆనాటి ప్రజలు నాయకులు మహత్తరమైన పోరాడాలతో వారిని భారతదేశం నుండి తరిమి తరిమి కొట్టినాము కానీ ఈరోజు మనదేశంలోని ఒక శాతం ఏడు శాతం ఉన్న వారు మనల్ని ఏలుతున్నారంటే మన సమాజం ఎందుకు బానిసలుగా బతుకుతున్నారో అర్థం కావడం లేదు మన సామ్రాజ్యాన్ని మనం ఏలుకోవడానికి ఒక చత్రపతి శివాజీలో జ్యోతిబాపూలే ఒక అంబేద్కర్ లా ఒక వీర పాండ్య కట్ట బ్రహ్మన్న గా మాన్ని కాన్సిరాం సాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య సర్దార్ పాపన్న గౌడ్ వారిని ప్రేరణగా తీసుకొని మన బీసీలు కథనరంగంలో దూకాలి మనకు అన్యాయం చేస్తున్నా నాయకులను అధికార పదవుల నుండి దించాలి దళిత బడుగు బలహీన మాకు ఒక వరమవుతుంది తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలు పెట్టి బీసీ రిజర్వేషన్లను 50 శాతం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం



## పుట్టపాక పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి పూర్తిచేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు పుట్టపాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులను కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏడుకొండలు, కల్పలత, వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్రీరాములు, మోహినుద్దీన్, రవీందర్, జలంధర్ మరియు ఈ కార్యక్రమంలో 76 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు..

## ఘనంగా 2003-04 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్న పూర్వ విద్యార్థులు**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని మల్కాజ్గిరి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఎవరెవరు ఏ వృత్తిలో స్థిరపడ్డారో అడిగి తెలుసుకుని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికీ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులు ఇప్పుడు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఎక్కడ చదువుతున్నామన్నది కాదు ఎంత శ్రద్ధతో చదువుతున్నాం అనేది ముఖ్యమని వారు తెలిపారు. చదువుని ఇష్టపడి చదివిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, హనుమయ్య, హేమలత, శీలా, రాములు, సావిత్రి పూర్వ విద్యార్థులు జోసెఫ్ ,ప్రదీప్, సంతోష్ ,రాజ్ కుమార్, బాలయ్య, సందీప్, ప్రవీణ్ ,సుబ్బు ,బాబు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేలు వాడనున్న సందర్భంగా కల్వకుర్తి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, సమన్వయంతో అందరూ పనిచేసి కల్వకుర్తి నియోజకవర్గంలో స్థానిక సంస్థలలో విజయ ఢంకా మోగించాలని అన్నారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక పాలన అస్తవ్యస్తమైందని, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అదే క్రమంలో సోమవారం రోజున జైపాల్ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకొని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) ముందస్తుగా స్థానిక నేతలతో కలిసి జైపాల్ యాదవ్ ను శాలువాలతో సత్కరించి, మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, ఎల్ల గౌడ్, భిక్షపతి, తలకొండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, చెల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకులు పంత్యా నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, వెంకటయ్య గౌడ్, బాబా, గుర్క శ్రీకాంత్, నాగార్జున, చెన్నయ్య, యాదయ్య, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం

**బాలానగర్, ఆగస్ట్ 24 (క్రైమ్ మిర్రర్) :** క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ ఫీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ ఫీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరఫున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు.



ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ ఫీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదిలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు ఫీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.



## డ్రైనేజ్ పనులు పూర్తి చేసి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వెలిమినేడు లో డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేసి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహ్ లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్వే చేసి,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వెలిమినేడు గ్రామంలో నూతనంగా డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు.అవసరమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు.మురికి నీరు వల్ల వరి పంట పొలాలు దెబ్బ తింటున్నందున మెయిన్ రోడ్ కి కాలువలు నిర్మించి,ఇగోర్షు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంది నరేష్, గ్రామ శాఖ కార్యదర్శిలు నాతి వెంకట్రామయ్య,సుర్కంటి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు- జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 24(క్రైమ్ మిర్రర్):** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి హైదరాబాదులో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను ప్రజా సమస్యల ఉద్యమాలపై పోరాటాలను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ, రాచకొండ మాజీ సర్పంచ్ కాస్ట్రోల్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# మర్మ క్షేమలో 87 ఏళ్ల నాటి పాండిత్య వారసత్వం ద్వారా మార్గనిర్దేశం చేయబడినది

- ఆయుర్వేదంలో పాతుకుపోయిన భారతదేశంలోని కాలాతీత వైద్యం పద్ధతులను అనుసరిస్తాయి
- టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 24 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశంలోని ఆయుర్వేదంలో పాతుకుపోయిన కాలాతీత వైద్యం పద్ధతులను మర్మ క్షేమ హాస్పిటల్ అనుసరిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆదివారం ఎస్సార్ నగర్ లోని మర్మ క్షేమ హాస్పిటల్ " ప్రారంభోత్సవానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని, హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుంది ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ–ఆధారిత చికిత్సపై నిర్మించబడింది. మూడు తరాల అంకితభావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స యొక్క పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు, సామరస్యాన్ని పునరుద్ధరించింది అన్నారు. రక్త ప్రసరణను మెరుగుపరచడానికి,




లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్–ఇన్వాసివ్, పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్నిఅందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎండీ ఆయుష్ టీవీ హరికృష్ణ , ఎండీ సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెచ్ ఈ ఏ డి భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్, సీఈఓ, ఎంక్యూ ఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈఓ బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండీ లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ ఎంఆర్ మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డిఎన్ బి అనేస్తేషియా, ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఆర్గాటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఏసీపీ ఎస్సార్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించిన వ్యక్తి కామ్రేడ్ సురవరం

**పార్టీలకతీతంగా కామ్రేడ్ కు ఘన నివాళులు**

**భారీగా తరలిన మునుగోడు నేతలు**

**కన్నీటి వీడ్కోలు పలికిన నేతలు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు ,మాజీ సీపీఐ జాతీయ కార్యదర్శి అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తిరనిలోటనీ పలువురు నేతలు అన్నారు..హైద్రాబాద్ లోని మగ్దుంబవన్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని, ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం,బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి,,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,వివిధ పార్టీల,ప్రజాసంఘాల నేతలు ,సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు..కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పలువురు నాయకులు సురవరంతో చేసిన ప్రయాణం గుర్తుకు తెచ్చుకుని బాధను వ్యక్తం చేశారు..దేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించిన వ్యక్తి కామ్రేడ్ సురవరం అన్నారు..కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం ,ఉద్యమాలు చేశారని ,జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారన్నారు.వివిధ పార్టీల నేతలు గురుజ రామచంద్రం,మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి,చాపల శ్రీను,పాల్వాయి వెంకట్ రెడ్డి,ఈదులకంటి కైలాస్,పోగుల ప్రకాష్,అద్దంకి ఆనంద్,మల్లేష్ యాదవ్,లింగస్వామి,శ్యామ్, రమేష్,విజయ్,నాగేష్ పాల్గొని నివాళులు అర్పించారు..






# ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన శిబిరం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ వింగ్ ద్వారా దాది ప్రకాష్ మని గారి యొక్క 18వ స్మృతి దివసం సందర్భంగా జాతీయ స్థాయిలో రక్తదాన శిబిరము ఖమ్మం బ్రహ్మకుమారిస్ రామాలయం వీధిలోని స్థానిక సేవా కేంద్రం లో ఏర్పాటు చేయబడింది. 22 నుండి 25 ఆగస్టు వరకు ఈ శిబిరాలు దేశమంతటా వేలాది సంఖ్యలో నిర్వహించబడుతున్నాయి. దాదాపు లక్ష యూనిట్ల రక్తం సేకరించాలని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం. ఎంతోమంది ప్రమాదాలలో, అనారోగ్యంతో ఉన్నవారికి, క్యాన్సర్ పేషంట్స్ కోసం రక్తం అవసరం ఉంటుంది. అలాంటి వారికి మనం చేయగలిగేటువంటి సహాయం కేవలం రక్తదానం మాత్రమే. రెండు రోజులలో దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అలాగే ఖమ్మంలో కూడా 24, 25 తారీకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఇందులో భాగంగా ఇక్కడ తలసేమియా పిల్లలకు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం కోసం ఖమ్మంలో దాదాపు 70 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మకుమారీ సంస్థ సేవలను అభినందించారని కార్యక్రమ నిర్వాహకులు రాజయోగిని బ్రహ్మకుమారి అరుణ, ఖమ్మం జిల్లా ఇన్చార్జి పేర్కొన్నారు. ఇందులో బికే. రమాదేవి, బికే గీత, బ్రహ్మకుమారి కుమారులతో పాటుగా ఎంతోమంది రక్తదాన కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా సుదర్శన్..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కల్లెపల్లి సుదర్శన్ ఎంపిక అయ్యారు. సికింద్రాబాద్ లో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి శిక్షణ పొందిన 40 మంది హాజరయ్యారు.అందులో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభను కనబరిచిన కల్లెపల్లి సుదర్శన్ ను ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపిక చేసినట్లు సుదర్శన్ తెలిపారు. ఈసందర్భంగా ఇంఫ్యాక్ట్ చైర్మన్ గంప నాగేశ్వరరావు కల్లెపల్లి సుదర్శన్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆది గ్రూప్ ఆదినారాయణ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పర్యావరణ హితంగా, ఘనంగా గణేష్ చతుర్థిని జరుపుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నగర ప్రజలను కోరారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు, సిబ్బందికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ పండుగను పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా జరుపుకోవడమే జీహెచ్ఎంసీ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శానిటేషన్, వీధి లైట్లు, చెట్ల కొమ్మల తొలగింపు, రోడ్డు మరమ్మత్తులు, నిమజ్జన ఏర్పాట్లలో క్రేన్లు, కంట్రోల్ రూములు, బేబీ పాండ్ లు, ఎక్స్‌వేటరీ పాండ్ లు, తాత్కాలిక పాండ్ ల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్రల సందర్భంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి తీసుకుంటామని తెలిపారు. 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టులు గా విధులు నిర్వహించనున్నారని మేయర్ తెలిపారు. పర్యావరణానికి హానికరమైన పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలి ఆమె కోరారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 2 లక్షల మట్టి వినాయక విగ్రహాలను క్షేత్రస్థాయిలో పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తున్నాయని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా %జడణ% వెస్ట్ తో తయారు చేసిన మట్టి కుండీలు, మట్టితో చేసిన దీపాల ప్రమిదలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (శానిటేషన్‌దహెల్త్) రఘు ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మంజీరా గేట్లు సాధారణ స్థితిలోనే ఉన్నాయి.

హైదరాబాద్ నగరానికి మంచినీరు సరఫరా చేస్తున్న మంజీరా బ్యారేజీ గేట్లు పనిచేయడం లేదని వివిధ మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న నేపథ్యంలో మంజీరా బ్యారేజ్ ను జలమండలి అధికారులు సందర్శించారు. మంజీరా గేట్లు అన్నీ సక్రమంగా పనిచేస్తూ కార్యనిర్వహణ స్థితిలో ఉన్నాయని.. ప్రస్తుతం మంజీరా నుండి 2 క్రెస్ట్ గేట్లు మరియు 1 స్లువర్ వెంట్ ద్వారా 15,130 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సింగూర్ నుండి ప్రవాహం 9,226 క్యూసెక్కులు ఉండగా.. అలగే.. 13 నుంచి ఈ రోజు ఉదయం 6:00 గంటల వరకు గేట్లలో ఎటువంటి అంతరాయం లేకుండా సగటున 46,000 క్యూసెక్కులతో మొత్తం 28.09 టీఎంసీని విడుదల చేశారు. మంజీర బ్యారేజ్ కి గాని, గేట్ల గాని ఎలాంటి ముప్పు కలగలేదని ఈ సందర్భంగా జలమండలి అధికారంగా ప్రకటించారు.

## రైస్ డయాగ్నొస్టిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**తుక్కు గూడ:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో రైస్ దయాగ్నస్టిక్ కార్డియాక్ ఐ కేర్ హాస్పిటల్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదివారము ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా డాక్టర్లు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బాధావత్ రవి నాయక్, రెడ్డి గల్లసుమన్, బీఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్ రాజు, నాయకులు వెంకట్ రాజిరెడ్డి, పెంట మాల సురేష్, నరసింహారెడ్డి, యాదగిరి, చైర్మన్ మెడికల్ డైరెక్టర్ మాధవ్ కుమార్, ఎండి మధుసూదన్, డాక్టర్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో AI సాంకేతికత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా ఉన్న జలమండలి.. ఇప్పుడు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి (ఆర్టిఫిషల్ ఇంటర్నేన్) అనే అధునాతన సాంకేతికతను వినియోగిస్తోంది. జలమండలి గత సంవత్సర కాలంలో మెట్రో కస్టమర్ కేర్(ఎంసీసీ)లో నమోదు అయినా ఫిర్యాదులను ద్వారా కొన్ని రోజులుగా ఐటీ విభాగపు అధికారులు విశ్లేషిస్తున్నారు. గత సంవత్సర కాలంలో ఎంసీసీలో నమోదైన ఫిర్యాదులను, ట్యాంకర్ బుకింగ్ వివరాలను సాంకేతికత సాయంతో గత కొన్ని రోజులుగా విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణలో ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయో, ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు, తరుచూ నమోదవుతున్న ఫిర్యాదులను వివిధ కోణాల్లో విశ్లేషిస్తున్నారు. అలాగే, గత సంవత్సర కాలంగా ట్యాంకర్ బుకింగ్ ల వివరాలతో ఏయే డివిజన్ లో అత్యధికంగా బుకింగ్ లు అవుతున్నాయో, ఏయే ప్రాంతాలతో పాటు అత్యధికంగా ట్యాంకర్ లను బుక్ చేసిన వినియోగదారుల వివరాలను సైతం, %ూ×% సాంకేతికతతో విశ్లేషించారు. కాగా గత సెప్టెంబరు 1 నుంచి.. ఇప్పటివరకు 6 లక్షల 50 వేలకు పైగా వివిధ సమస్యలపై ఫిర్యాదులు జలమండలి కస్టమర్ కేర్ కు అందగా, 12 లక్షలపైగా వాటర్ ట్యాంకర్ లను వినియోగదారులు బుక్ చేసుకున్నారు. ఈ ప్రాంతంలో గత వేసవిలో అత్యధిక ట్యాంకర్ బుకింగ్స్ నమోదు అయినట్లు సాంకేతికత ద్వారా గుర్తించారు. అలాగే జలమండలి మొత్తం ఓ ఆర్ ఆర్ పరిధిలోని కీలక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభించింది. ఈ వివరాలతో.. అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన టాప్ 10 వినియోగదారులను సాయంతో గుర్తించారు. అందులో అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన ప్రాంతాలలో ప్రగతినగర్ లోని సాహితి రెసిడెన్సీ అపార్ట్మెంట్ గత సంవత్సరంలో 674 వందల ట్యాంకర్ లను బుక్ చేసినట్టు తేల్చారు.ఈ నేపథ్యంలో ప్రగతినగర్ లో నీటి సరఫరా, అత్యధిక ట్యాంకర్ బుకింగ్ వివరాలతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి, సమస్యాత్మక ప్రాంతాలను స్థానికులతో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో గతంలో మున్సిపాలిటీలో ఉన్నప్పుడు 15 రోజులకోసారి నీటి సరఫరా ఉండేదని, తరువాత జలమండలి చొరవతో పైపు లైన్లు మంజూరు చేయడంతో.. వారానికి ఒకసారి మంచి నీరు సరఫరా జరిగిందని స్థానికులు ఎండీకి చెప్పారు. అలాగే రెండు నెలల రెండు రోజులకు ఒక సారి తాగునీటి సరఫరా అవుతోందని..అలాగే, రోజు విడిచి రోజు నీటి సరఫరా అందేలాగా స్థానికులు జలమండలి ఎండీకి విన్నవించుకున్నారు. అందుకే ఎండీ రోజు విడిచి రోజు నీటి సరఫరా చేపట్టవలసిన పనులను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ సంపుకు ప్రత్యేక ఫీడర్ మెయిన్ అభివృద్ధి చేస్తే ఈ సమస్య తీరిపోతుందని, దానికి రూ.3 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు ఎండీకి వివరించారు. దానికి వెంటనే ప్రతిపాదనలు పరిశీలించిన ఎండీ, వెంటనే పనులు చేపట్టాలని ఆమోద ముద్ర వేశారు. ఈ ప్రగతినగర్ ఎత్తైన ప్రాంతాల్లో ఉండటం, భూగర్భంలో ఎక్కువగా రాళ్లు కూడి ఉండటంతో.. బోర్లు సఫలం కాక, సఫలమైన వేసవిలో అంటడిగి పోవడంతో.. ఈ ప్రాంతవాసులు త్రాగునీరుకోసం జలమండలిపై ఆధారపడుతున్నట్లు గుర్తించారు. వీటితోపాటు వందకు పైగా గృహ సముదాయాలకు ఇంకుడు గుంతలు లేకపోవడంతో జలమండలి ట్యాంకర్ల మీద వేసవిలో ఆధారపడుతున్నట్లు విశేషించారు. ఈ నేపథ్యంలో ఆరు వందలకు పైగా వాటర్ ట్యాంకర్ లను బుక్ చేసిన అపార్టుమెంటును అధికారులతో కలిసి సందర్శించారు. అపార్టుమెంటు ప్రాంగణంలో పాడైన బోర్ వెల్ ను గుర్తించిన ఎండీ వాటిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని అపార్టుమెంటు వాసులకు సూచించారు. అలాగే, విశాలమైన అపార్టుమెంటు ఆవరణలో కొన్ని ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి ఆవరణలోని బోరు పనిచేసే అవకాశం ఉంటుందని, తద్వారా వచ్చే వేసవిలో ట్యాంకర్ బుక్ చేసే అవసరం రాదని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దానికి అవసరమైన సాంకేతిక సహాయం జలమండలి స్థానిక అధికారులు అందజేస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఆనంద్ నాయక్, జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్ర మోహన్, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.